# అభివృద్ధి, సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 20: బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాయని మల్కాజిగిరి నియోజకవర్గం అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నేరేడ్‌మెట్ డివిజన్‌లోని శ్రీకాలనీ, సైనిక్‌నగర్, మధురానగర్ తదితర కాలనీల్లో కార్పొరేటర్ మీనా రెడ్డితో కలిసి గడప గడపకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై ప్రజల్లో అద్భుతమైన స్పందన వస్తుందన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవన్నారు. దేశానికే తెలంగాణ ఆదర్శమన్నారు. సీఎం కేసీఆర్ సంక్షేమానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. ప్రతి గడపకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రజల కష్టాల తీర్చుతున్న పార్టీలను గుర్తుంచుకోవాలన్నారు. మతం, కులం పేరుతో రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. తెలంగాణ రాకముందు, వచ్చిన తరువాత రాష్ట్రం ఎలా ఉన్నదో ప్రజలు గమనించి ఓటు వేయాలని సూచించారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్ రెడ్డి, దార శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి


మధురానగర్‌లో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి

## ఎన్నికల ఇన్‌చార్జిగా జితేందర్‌రెడ్డి

నేరేడ్‌మెట్, అక్టోబర్ 20: మల్కాజిగిరి నియోజకవర్గం బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జిగా గౌతంనగర్‌కు చెందిన సీనియర్ బీఆర్ఎస్ నాయకుడు జితేందర్ రెడ్డిని నియమించినట్లు శుక్రవారం శ్రీకాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మల్కాజిగిరి అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి వెల్లడించారు.

## బహిరంగ ప్రకటన

ఈ ప్రకటన ద్వారా సమస్త ప్రజానీకానికి నా క్లయింటు కుమారి. చెరుకుతోట నికిత, D/o. చెరుకుతోట కొండల్ రావు #106 సాలిటయిర్ స్వామి అపార్ట్‌మెంట్, సనత్‌నగర్, హైద్రాబాద్ గారు తెలియజేయునది ఏమనగా, ఆమె తుమ్మల చంద్ర శేఖర్ మరియు శ్రీమతి నన్నపనేని ప్రణవి గారికి సంబంధించిన ఫ్లాట్ నెం.జి6 ఎస్.వి ప్యారడైజ్, ప్రగతి నగర్, హైదరాబాద్, 1272 స్క్వేర్ ఫీట్ గలిగిన 2 బి.హెచ్‌కె ఫ్లాట్‌ను కొనుగోలు చేయుటకు సదరు వ్యక్తులతో ఒప్పందము కుదుర్చుకొని అడ్వాన్స్‌గా కొంత పైకము చెల్లించి ఉన్నది కావున సదరు ఫ్లాట్ పైన ఎవరికైనా ఆక్షేపణలు గాని మరియు ఏదైనా సంబంధము గానీ ఉన్న యెడల మీరు క్రింద తెలిపిన అడ్రస్‌కు సంబంధిత ఆధారాలతో వచ్చి వెంటనే కలువగలరు. లేనిచో నా క్లయింటు తదుపరి రిజిస్ట్రేషన్ వ్యవహారాలు పూర్తి చేసుకొనబడును. ఆ తదుపరి వచ్చే ఆక్షేపణలు చెల్లనేరవని ఈ ప్రకటన ద్వారా తెలియపరుస్తున్నాము.

సం॥ B.Narasimha Rao
M.A., LLB., LLM
Advocate, Nalgonda
Mobile: 9848620072










